Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
2-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 133

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# జగన్ సార్ జాడెక్కడ?

## మాజీ సీఎం కోసం వైసీపీ కేడర్ ఎదురుచూపులు

## వైసీపీ అధినేత జిల్లాల పర్యటనపై మీనమేషాలు



**క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో :**

వైఎస్ జగన్ ఎక్కడున్నారు..? ప్రజల్లోకి ఎప్పుడు వెళ్తారు..? జనవరి నుంచే జిల్లాల పర్యటన అన్నారు... ఇప్పుడు ఏప్రిల్ కూడా వచ్చేసింది. ఇప్పటి వరకు జిల్లాల పర్యటన ఊసే లేదు. అడపా దడపా అమరావతికి వచ్చి.. మళ్లీ బెంగళూరు వెళ్లిపోతున్నారు జగన్. దీంతో జిల్లాల పర్యటన సంగతేంటని కేడర్ ప్రశ్నిస్తోంది...? సారెక్కడ... అంటూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు

సంక్రాంతి అన్నారు... ఉగాది దాటింది!

ప్రజల్లోకి వెళ్తారా? లేదా?

వైసీపీ అభిమానుల్లో నిస్తేజం ఎందుకు?

కార్యకర్తల్లో జోష్ నింపేదుకు జగన్ ఏం చేయబోతున్నారు?

కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకతను క్యాష్ చేసుకుంటారా?

జగన్ ఫ్యూచర్ ప్లానేంటి?


పార్టీ శ్రేణులు. అసలు... జగన్ జిల్లాల పర్యటన ఎందుకు వాయిదా పడుతోంది...? 2024 ఎన్నికల్లో ఘోర ఓటమి వైఎస్ జగన్‌కు పెద్ద దెబ్బ. ఈ ఓటమితో పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం, నిస్తేజం వచ్చేశాయి. పార్టీలోని నిస్తేజాన్ని పోగొట్టి... కార్యకర్తలలో జోష్ తెప్పించే బాధ్యత పార్టీ అధినేతపై ఉంటుంది. కానీ.. జగన్ ఆ దిశగా ప్రయత్నాలు చేయడంలేదు. ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలు ఇంతవరకు మొదలుపెట్టనే లేదు. దీంతో... పార్టీ కేడర్‌లో నిస్తేజం మరింత పెరిగిపోతుంది. దీంతో... పార్టీ నేతలు, జిల్లాల ఇన్‌ఛార్జ్‌లు జగన్ జిల్లాల పర్యటన కోసం ఎదురుచూస్తున్నారు. ఆ కార్యక్రమంతో అయినా... జగన్ ప్రజల్లోకి వస్తే...

మిగతా 2లో

# వారం రోజుల్లో టి.కేబినెట్ విస్తరణ!

## నూతన మంత్రివర్యులు ఖరారు?

## పాత మంత్రులకు స్థానచలనం తప్పదా?



రంగారెడ్డి జిల్లా నేతల లేఖలు ఎందుకోసం?

మంత్రుల లిస్టును గవర్నర్‌కు సమర్పించిన రేవంత్!

సీఎం రేవంత్ గోప్యత ఎందుకు పాటిస్తున్నారు?

ఎస్సీ, ఎస్టీలకు మంత్రివర్గంలో స్థానముందా?

ఢిల్లీలో తర్జనభర్జనల మతలబేంటి?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో కొత్త మంత్రివర్గం కూర్పు అయిపోయినట్టేనా..? సీఎం రేవంత్‌రెడ్డి ఆ లిస్టుతోనే గవర్నర్‌ను కలిశారా..? అదే నిజమైతే.. కొత్తగా ఎవరెవరికి మంత్రి పదవులు దక్కాయి..? ఉన్న మంత్రుల్లో ఎంత మందికి స్థానచలనం కలిగింది..? కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం ఎప్పుడు..? రాష్ట్రంలో ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్. ఉగాది పండుగ సందర్భంగా రాజ్‌భవన్ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పండుగ శుభాకాంక్షలు చెప్పారు. దాదాపు గంటపాటు గవర్నర్‌తో చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి. వీరి భేటీలో మంత్రివర్గ విస్తరణపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వచ్చే నెల 3 లేదా 4వ తేదీన తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపులు కూడా ఉంటుంది. ఈ వారంలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగబోతుందని తెలుస్తోంది. కొత్తగా నలుగురిని మంత్రివర్గంలో చేర్చుకున్నారనే సమాచారం అందుతోంది.

- మిగతా 2వ పేజీలో

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు



2లో

సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్

బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు.



# తెలంగాణలో కేసీఆర్... ఆంధ్రలో జగన్..

## ప్రజలిచ్చిన తీర్పును గౌరవించడమా ?

## అవమానించడమా?

" శాల్.. నాకు ప్రతిపక్ష హోదా ఇస్తేకానీ అసెంబ్లీకి రాను.. అని జగన్ మొండికేశారు. ఇటు కేసీఆర్ సైతం నేనేంటి? అసెంబ్లీకి వచ్చి మీ మాటలు వినేదేంటి? అన్న ధోరణిలో ఉన్నారు. ఆయన కొడుకు కేటీఆర్ అయితే.. ఆ మాట నేరుగానే చెప్పేశారు. ఇది ప్రజలిచ్చిన తీర్పును గౌరవించడమా ? అవమానించడమా?"

సరిపోయింది మీ ఇద్దరికీ.. సాగుతుంది మీకలా..!

2లో



# త్వరలోనే భారత్‌కు వస్తా

## సునీత విలియమ్స్

అంతరిక్షం నుంచి ఇండియా అద్భుతంగా కనిపించింది: సునీతా విలియమ్స్

2లో

# హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష

విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం

బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు.

3లో

# హామీల అమలులో రేవంత్ విఫలం

ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు

- మిగతా 2వ పేజీలో

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు

రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసిఆర్ చర్చ



**గజ్వేల్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని..

- మిగతా 2వ పేజీలో

# ప్రజలే ముందు..తరవాతే మిగతా పనులు

అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ

తెలంగాణ కంటే ఏపిలో పెన్షన్లు ఎక్కువ

గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న

పదిలక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిపడింది

కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు



**బాపట్ల, (క్రైమ్ మిర్రర్):** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు.

# వారం రోజుల్లో టి.కేబినెట్ విస్తరణ!

ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ దగ్గర ప్రస్తావించారట. అయితే... కొత్తగా కేబినెట్‌లోకి తీసుకోబోయే ఆ నలుగురు ఎవరనే దానిపై ఉత్కంఠ నేడో, రేపో కాంగ్రెస్ అధిష్టానం నుంచి పేర్లు వస్తాయని సమాచారం. ఏఐసీసీ నుంచి పేర్లు రాగానే రాజ్‌భవన్ వేదికగా ప్రమాణస్వీకారానికి ముహూర్తం పెట్టనున్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో ఆయనతోపాటు 12 మంది మంత్రులు ఉన్నారు. ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ ఆరింటిలో... నాలుగు స్థానాలను ఇప్పుడు భర్తీ చేయనున్నారు. మరో రెండు స్థానాలు కొంతకాలం పెండింగ్‌లోనే ఉంటాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలకు ఒక్కొక్కటి చొప్పున మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు సమాచారం. దీనిపై గత వారమే ఢిల్లీలో చర్చ జరిగింది... ఇక ఏఐసీసీ నుంచి లిస్ట్ రావడమే తరువాయి.

## త్వరలోనే భారత్‌కు వస్తా

**క్రైమ్ మిర్రర్, న్యూస్ డెస్క్:** దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకు పోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలి యమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఇటీవలే భూమి మీద సురక్షితంగా అడుగుపెట్టారు. తాజాగా నాసా నిర్వహిం చిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో అంతరిక్షంలో అనుభవాల ను వీరు పంచుకున్నారు. అంతరిక్షం నుంచి భారత్ ఎలా కనిపించిందనే ప్రశ్నకు సమాధానంగా చాలా అద్భుతంగా కనిపించిందని సునీత చెప్పారు. తాము హిమాలయాల మీద నుంచి వెళ్లిన ప్రతి సారి... మంచు పర్వతాల అందాలను విల్మోర్ కెమెరాలో బంధించారని సునీత తెలిపారు. హిమాలయాలు అత్య ద్భుతం అని చెప్పారు. గుజరాత్, ముంబై వంటి ప్రాంతాల మీద నుంచి వెళుతున్నప్పుడు తీరం వెంబడి ఉండే మత్స్యకా రుల పడవలు తమకు సిగ్నల్ మాదిరి పని చేసేవని అన్నారు. భారత్ కు వచ్చే అంశం గురించి సునీత మాట్లాడు తూ... తన తండ్రి పుట్టిన దేశానికి త్వరలోనే వెళ్లాల నుకుంటున్నానని చెప్పారు. ఇండియాలో ఉన్న బంధు వులు, ప్రజల తో ముచ్చటిం చాలని... వారితో తన అను భవాలను పంచుకోవాలని ఉందని అన్నారు.

# తెలంగాణలో కేసీఆర్...ఆంధ్రలో జగన్..

(మొదటి పేజీ తరువాయి)



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** అధికార పక్షంగానే కాదు.. ప్రతిపక్ష పాత్రలోనూ అటు ఏపీలో జగన్.. ఇటు తెలంగాణలో కేసీఆర్ తగ్గేదే లే.. అంటున్నారు. తమది ఒకటే దారి అని చాటుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాల మీద ఒంటికాలిపై లేచి, మైకులు ఇవ్వకుండా.. వారిని చీడపురుగుల్లా పరిగణిస్తూ రాజ్యమేలారు! కట్ చేస్తే.. ఇప్పుడు రాజ్యం పోయింది. తెలంగాణలో బీఆర్ఎస్‌కు కనీసం ప్రతిపక్షం హోదా అయినా దక్కింది. కానీ.. ఏపీలో జగన్ అందుకు కూడా నోచుకోలేదు! ఇంద్ర భవనాన్ని తలపించేలా సచివాలయం కట్టుకున్నా.. అందులో కూర్చొనే భాగ్యం కేసీఆర్‌కు దక్కలేదు. ప్రతిపక్షంగా నిలిచినా.. ప్రతిపక్ష నేత హోదా జగన్‌కు దక్కలేదు. ఇప్పటికీ కేసీఆర్ కానీ, జగన్ కానీ కింద పడ్డా తమదే పై చేయి అన్నట్టు వ్యావహారిస్తున్నారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తమ ప్రత్యర్థులను గుర్తించేందుకు కూడా ఇంకా వారికి మనసొప్పడం లేదని చెబుతున్నారు. 'రాద్.. నాకు ప్రతిపక్ష హోదా ఇస్తేకానీ అసెంబ్లీకి రాను.. అని జగన్ మొండికేశారు. ఇటు కేసీఆర్ సైతం నేనేంటి? అసెంబ్లీకి వచ్చి మీ మాటలు వినేదేంటి? అన్న ధోరణిలో ఉన్నారు. ఆయన కొడుకు కేటీఆర్ అయితే.. ఆ మాట నేరుగానే చెప్పేశారు. ఇది ప్రజలిచ్చిన తీర్పును గౌరవించడమా? అవమానించడమా?' అని ఒక విశ్లేషకుడు వ్యాఖ్యానించారు.

మొన్నటిదాకా తాను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన చంద్రబాబు ముందు కూర్చునేందుకు ఇష్టం లేకనే అసెంబ్లీకి జగన్ డుమ్మా కొడుతున్నారన్న వాదనలు ఉన్నాయి. 'తెలంగాణలో మొన్నటిదాకా రేవంత్‌రెడ్డిని బుడ్డర్‌ఖాన్ అంటూ ఆఖరుకు బాడీ షేమింగ్‌కు కూడా నాటి బీఆర్ఎస్ నాయకులు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డిని అర్ధరాత్రి ఆయన బెడ్‌రూమ్ తలుపులు పగలగొట్టుకొని అరెస్టు చేసిన వీడియోను ఫన్నీగా మార్చేసి సోషల్ మీడియాలో దారుణ ట్రోలింగ్ చేశారు. అక్కడ ఏపీలో కళ్ల నిండా కసి, ద్వేషం, అహంకారం నింపుకొని అసెంబ్లీలో జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడారు. నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు కంట కన్నీరు తెప్పించేంత దుస్సాహసానికి ఒడిగట్టారు. వ్యక్తిత్వ హననాలకు తెగించారు. నోరు తెరిస్తే బూతులే తప్ప మాటలు రాని ఎమ్మెల్యేలతో నానా మాటలు అనిపించారు' అని ఆయన గుర్తు చేశారు. 'ఇప్పుడు సీన్ తిరగబడిన తర్వాత అసెంబ్లీకి మొహం చూపించేందుకు సైతం అటు జగన్, ఇటు కేసీఆర్ ఇష్టపడటం లేదు. అలాగని కంప్లీట్‌గా అసెంబ్లీని బాయ్‌కాట్ చేశారా? అంటే అదీ కాదు! శాసనసభ సభ్యత్వం పోకూడదు.. కానీ.. అసెంబ్లీకి మాత్రం వచ్చేది లేదు.. అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అంటే ఇది దృఢ నిశ్చయం కానే కాదని తేలిపోతున్నది. ఇదో పెద్ద డ్రామా లాగానే కనిపిస్తున్నది. మధ్యమధ్యలో అటెండెన్స్ వేయించుకుంటే చాలన్న ధోరణితో మేకపోతు గాంభీర్యం ఒలికిస్తున్న పరిస్థితిని రెండు రాష్ట్రాల ప్రజలు నిశ్చేష్టులై చూస్తూ ఉండిపోతున్నారని ఆయన చెప్పారు.

కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత 2024 ఫిబ్రవరిలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. అప్పటి నుంచి కేవలం రెండుసార్లు ఆయన సభకు హాజరయ్యారు. అటు ఏపీలో జగన్ 2024 మధ్యలో పులివెందుల ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఒక్కసారే సభకు హాజరయ్యారు. ఫిబ్రవరి 25, 2025న గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగం సమయంలో కాసేపు వచ్చి వెళ్లిపోయారు. వైసీపీ గెలిచిన ఎమ్మెల్యేల సంఖ్యతో జగన్ సభలో ఉన్న సమయాన్ని టీడీపీ నేతలు పోల్చుతూ సెటైర్లు వేశారు.

ఇటు తెలంగాణలో ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కు ఒక గది, దాని బయట నేమ్ ప్లేట్ కూడా ఉంటుంది. అయితే.. తగిన సంఖ్యాబలం లేని కారణంగా ఏపీలో జగన్‌కు ఆ అదృష్టం దక్కలేదు. ఒక సాధారణ ప్రతిపక్ష పార్టీ గానే ఉండాల్సి వస్తున్నది. ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా.. అధికార పక్షం నుంచి బలవంతంగానైనా దానిని సాధించుకునే ప్రయత్నాలను వైసీపీ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా చేరింది. జగన్‌ను ప్రతిపక్ష నేతగా గుర్తించేలా స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఫ్యాన్ పార్టీ నేతలు పిటిషన్ కూడా దాఖలు చేశారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే అధిక సమయం మాట్లాడే అవకాశం వస్తుందని, అది గిట్టకే చంద్రబాబు తనకు ఆ హోదా ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని, తద్వారా తమ గొంతును అణచి వేయాలనుకుంటున్నారని జగన్ కారాలు మిరియాలు నూరుతున్నారు. అయితే.. ప్రతిపక్ష హోదా ఉండాలంటే కనీసం పదిశాతం సభ్యులను కలిగి ఉండాలనే సంప్రదాయాన్ని అధికార టీడీపీ ప్రస్తావిస్తుంది. గతంలో 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న వైసీపీ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 11 కు పరిమితమైంది. దీనిని ఏపీ ప్రభుత్వం సావకాశంగా తీసుకున్నది.

కేసీఆర్, జగన్ ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల్లో ఒక్కసారి మాత్రమే వచ్చారు. దీని వెనుక అనర్హత వేటును తప్పించుకోవడం అనే వ్యూహం ఉన్నదనే చర్చ నడుస్తున్నది. సభకు రాని వారిపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని స్పీకర్, డిప్యూటీ స్పీకర్ చేసిన హెచ్చరికలతో అంతదాకా పరిస్థితిని తెచ్చుకోవడం ఇష్టం లేకనే జగన్ బడ్జెట్ సమావేశాలకు హాజరైనట్టు కనిపిస్తుంది. సభా కార్యక్రమాలకు వరుసగా 60 రోజులు దూరంగా ఉంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 ప్రకారం అనర్హత వేటు పడుతుందని డిప్యూటీ సీఎం రఘురామకృష్ణం రాజు ప్రకటించడంతో జగన్ సహా డుమ్మా ఎమ్మెల్యేలకు చురుకు తగిలినట్టుంది. మరోవైపు తెలంగాణలో కేసీఆర్ సభ్యత్వాన్ని తొలగించాలంటూ ఏకంగా ఫిర్యాదులు చేసేదాకా వెళ్లింది. ప్రభుత్వ డబ్బుతో పదవిని అనుభవిస్తూ అసెంబ్లీకి రాని కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. ఈ విషయం కూడా కోర్టులకు చేరింది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరై తన విధులను నిర్వర్తించని పక్షంలో ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్స్‌కు చెందిన విజయ్‌పాల్ రెడ్డి పిల్ దాఖలు చేశారు. అయితే.. బీఆర్ఎస్ వర్గాలు మాత్రం సమయం కోసం చూస్తున్నారని, తగిన సమయం చూసుకుని రేవంత్ పై అస్త్రశస్త్రాలతో దాడికి సిద్ధమవుతారని చెబుతున్నాయి. ఇవన్నీ గమనిస్తున్న రెండు రాష్ట్రాల ప్రజలు.. సరిపోయింది మీ ఇద్దరికీ.. సాగుతుంది మీకలా.. అంటూ మూతి వంకర్లు తిప్పుతున్నారు.

# జగన్ సార్ జాడెక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తల్లో జోష్ పెరుగుతుంది... వారిలో ధైర్యం వస్తుందని.. భావిస్తున్నారు. జనవరిలోనే జిల్లాల పర్యటన ప్రారంభించాలని వైఎస్ జగన్ భావించారు. సంక్రాంతి అయిపోయిన తర్వాత... ప్రతి జిల్లాకు వెళ్తానని స్వయంగా జగనే ప్రకటించారు. కానీ... ఆ తర్వాత ఏమైందో ఏమో... జిల్లాల పర్యటన వాయిదా పడింది. ఇప్పటి వరకు ఆ ఊసే లేదు. ఉమ్మడి జిల్లాల వారీగా.. అప్పుడప్పుడు కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు జగన్. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని... రాబోయేది జగన్ టూ పాయింట్ వో అని కార్యకర్తల సమావేశాల్లో చెప్పారు కూడా. అంతేకాదు... జిల్లాల పర్యటన చేపడతానని.. వారానికి రెండు రోజులు జిల్లాల్లోనే ఉంటానని చెప్పారు. జగన్ జనంలో వస్తే... ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని.. కార్యకర్తల్లో ధైర్యం పెరిగి... ఉత్సాహంగా పనిచేస్తారని పార్టీ నేతలంతా ఆశించారు. కానీ.... జగన్ జిల్లాల పర్యటనపై ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు..? ఎప్పుడు పర్యటిస్తారో తేదీ ఖరారు కాలేదు...? జగన్ పర్యటన కోసం జిల్లాల్లో వైసీపీ నేతలు వెయిట్ చేస్తున్నారు. వైఎస్ జగన్.. జనంలోకి వెళ్లిన ప్రతిసారీ అనూహ్య స్పందన వస్తోంది. జైల్లో ఉన్న నేతలను కలిసేందుకు వెళ్లినా... గుంటూరు మిర్చి యార్డ్‌లో రైతులను పరామర్శించేందుకు వెళ్లినా... జనం తండోప తండాలుగా తరలివచ్చారు. దీంతో.. వైసీపీలో కొంత జోష్ వచ్చింది. జగన్ జిల్లాల పర్యటన చేస్తే... ఆ జోష్ పీక్స్ వెళ్తుంది. అయితే.... జగన్ చేపట్టిన జిల్లాల వారీ సమీక్షలు ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. అవన్నీ పూర్తయిన తర్వాత.. జిల్లాల పర్యటనకు వెళ్లాలని యోచిస్తున్నట్టు సమాచారం. అంతేకాదు... కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా పూర్తికాలేదు. కనుక... ఇంకొంత సమయం ఇచ్చి.. జిల్లాల పర్యటన చేస్తే బాగుంటుందనేది జగన్ ఆలోచనగా తెలుస్తోంది. అందుకే... జగన్ జిల్లాల పర్యటన ఆలస్యమవుతోందని వైసీపీ వర్గాలు చెప్తున్నాయి.

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఏ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం.

# హామీల అమలులో రేవంత్ విఫలం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు-గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు. నాట్ల సీజన్‌లో కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా అందించలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. మోసపూరిత పాలననే విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతులను అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని ఆరోపించారు.రుణమాఫీ వాగ్దానం ఇంకా నెరవేరలేదు. ఇందిరమ్మ భరోసా పథకం కేవలం మాటలకే పరిమితమైంది. హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే, అసెంబ్లీలో ప్రకటించినట్లుగానే రైతు భరోసా నిధులు అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూనే ఉంటు-ంది. ప్రజల్లో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని హరీష్ రావు హెచ్చరించారు.

# ప్రజలే ముందు..తరవాతే మిగతా పనులు

గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చు కోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కలిషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

గజ్వేల్,ఏప్రిల్1(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు.




## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

- పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు.

# పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ



## సన్నబియ్యం పంపిణీలో తేడారాకుండా చూడాలి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.






## మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్

## ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు-, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

# రాజకీయ లబ్ధి కోసం లేనిపోని ఆరోపణలు

## ప్రభుత్వాన్ని అప్రతిష్ట చేసే యత్నాలు

## బిజెపి, బిఆర్ఎస్ ఉమ్మడిగా కుట్రలు

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎటువంటి పరిస్థితుల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు నష్టం కలిగించే ప్రయత్నం చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోరని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే కుట్ర బీజేపీ, బీఆర్ఎస్ కలసికట్టుగా చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటు-న్నారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రంలో భూములు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం భావిస్తోందని, విద్యార్థులకు ఏమాత్రం నష్టం కలగకుండా ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి కోర్టులో పోరాటం చేసి సాధించారని అద్దంకి దయాకర్



తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, న్యాయపరమైన మార్గంలోనే భూమిని రాబట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ భూమిని అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ ఈ భూములను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూశారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని అద్దంకి దయాకర్ గుర్తుచేశారు. అందువల్లే ఈ భూమి ఇప్పటికి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, విద్యార్థులకు నష్టం కలగకుండా రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారని తెలిపారు. 1970లలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఐఈ÷ఖ కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించారని అద్దంకి దయాకర్ తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. విద్యార్థులను సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రభుత్వంపై నెగటివ్ ప్రచారం చేయడమే వారి లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు బ్యాక్‌గ్రౌండ్‌లో జేసీబీలు, వన్యప్రాణులు ఉన్నట్లు- సోషల్ మీడియాలో కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అద్దంకి దయాకర్ తెలిపారు.


## జర్మన్ యువతిపై అత్యాచారం

### పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్మన్ యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి ఫహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

## విదేశీ యువతిపై అత్యాచారం

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

### రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి.

## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు.

## ఎడిటోరియల్



# పెను ఉత్పాతం

**భూ**మిని గురించి చెబుతూ ప్రఖ్యాత కవి దేవిప్రియ అది 'మధ్యమధ్యలో మతిభ్రమించే/ మమతానురాగాల మాతృమూర్తి' అంటారు. సకల సంపదలకూ పుట్టిల్లయిన నేలతల్లి ఎందుకనో ఆగ్రహించింది. శుక్రవారం మధ్యాహ్నం రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపాల పరంపర మయన్మార్, థాయ్‌లాండ్‌లను తీవ్రంగా దెబ్బతీయగా... మయన్మార్ ఇరుగు పొరుగు నున్న భారత్, చైనాలను భూప్రకంపనలు వణికించాయి. ఈశాన్య భారత్, బెంగాల్, ఢిల్లీ తదితర చోట్ల ప్రకంపనలు కనబడగా, చైనాలో యునాన్, సిచువాన్ ప్రాంతాలు దీని బారినపడ్డాయి. ఈ భూప్రళయం ఒక్కసారిగా జనజీవనాన్ని తలకిందులు చేసింది. మృతులెందరన్న లెక్క వెంటనే తేలడం కష్టం. ఎందుకంటే కోటి 70 లక్షల జనాభాగల థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఆకాశా న్నంటే భవనాలు చాలా వున్నాయి. వాటిల్లో అనేకం నేలమట్టమయ్యాయి. వేలాదిమంది ఇరుక్కు పోయారు. వర్తక, వాణిజ్య, ఉత్పాదక కార్యకలాపాలు ముమ్మరంగా సాగే వేళ భూకంపం రావటం ప్రాణనష్టాన్ని పెంచివుండొచ్చన్న అంచనాలున్నాయి. మయన్మార్‌లో సైనిక పాలనవల్ల పరిస్థితి తీవ్రత తెలియటం లేదంటున్నారు. %అయితే భూకంప కేంద్రం ఆ దేశంలోని రెండో పెద్ద నగరమైన మాండలేకు సమీపంలో వుండటం, భూగర్భంలో 20%-% 30 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభ వించటాన్నిబట్టి నష్టం ఎక్కువుంటుందన్నది భూభౌతిక శాస్త్రవేత్తల అంచనా. నిరంతర ఘర్షణలతో అట్టుడుకుతున్న ఆ దేశంలో ఇప్పటికే 30 లక్షలమంది కొంపా గోడూ వదిలి అత్యంత దుర్భరమైన స్థితిలో బతుకీడుస్తున్నారు. ఒక్కో పట్టణం ఒక్కో సాయుధ ముఠా గుప్పిట్లో వుంది. ఇవిగాక సైన్యం అడపా దడపా వైమానిక దాడులు చేస్తోంది. ఈ భూకంపం ఆ దేశ జనాభాలో మూడోవంతుమందిని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం వున్నదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. మిగిలిన వైపరీత్యాలు విరుచుకుపడే ముందు ఏదో రకమైన సూచనలందిస్తాయి. జాగ్రత్త పడటానికి కాస్తయినా వ్యవధినిస్తాయి. కానీ భూకంపాలు చెప్పా పెట్టకుండా విరుచుకుపడతాయి. రెప్పపాటులో సర్వం శిథిలాల కుప్పగా మారుతుంది. అపార ప్రాణనష్టం వుంటుంది. తప్పించు కున్నవారిని సైతం తీవ్ర భయోత్పాతం వెన్నాడుతుంది. భూమి లోలోతు పొరల్లో అనునిత్యం మార్పులు సంభవిస్తూనే వుంటాయి. భూభౌతిక శాస్త్రవేత్తలు చెబుతున్నదాన్నిబట్టి భూగర్భం ఏడు పలకలుగా విడివడి వుంటుంది. వీటిల్లో వచ్చే కదలికలూ, అవి తీసుకొచ్చే రాపిడులూ పర్యవసానంగా ఆకస్మికంగా శక్తి విడుదలవుతుంటుంది. ఆ శక్తి తరంగాల రూపంలో భూ ఉపరితలానికి చేరుతుంది. అది భూకంపం రూపంలో వ్యక్తమవుతుంది. భూకంపం మనిషి జ్ఞానాన్ని పరిహసించే ప్రకృతి విపత్తు. ఖగోళంలో మానవుడు సాధించిన ప్రగతి అంతా ఇంతా కాదు. అక్కడ జరిగే పరిశోధనలు అన్నీ ఇన్నీ కాదు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 2018లో ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ నిరుడు డిసెంబర్ 24న సూర్యుడి ఉపరితలానికి 60 లక్షల కిలోమీటర్ల దూరంలో పరిభ్రమించింది. ఇది అత్యంత సమీపం వరకూ వెళ్లినట్టు లెక్క. కానీ కాళ్లకింద పరుచుకున్న భూమి లోలోతు పొరల్లో ఏం జరుగుతున్నదో ఆరా తీయటంలో వైఫల్యాలే ఎదురవుతున్నాయి.

భూకంపాలపై సాగుతున్న పరిశోధనలు గతంతో పోలిస్తే ఎంతో కొంత ప్రగతి సాధించాయనే చెప్పాలి. ఫలానాచోట భూకంపం రావొచ్చని చెప్ప గలిగే స్థాయి వచ్చింది. కానీ అది నిర్దిష్టంగా ఎప్పుడు, ఎక్కడ వస్తుందో చెప్పటం మటుకు సాధ్యం కావటం లేదు. ఏడెనిమిదేళ్ల క్రితం దక్షిణ కాలిఫోర్నియా, దక్షిణమధ్య అలస్కా ప్రాంతాల్లో చాలా తక్కువస్థాయి ప్రకంపనలు నమోదైనప్పుడు భూ పొరల్లో ఏదో జరుగుతున్నదని, భూకంపం వచ్చే ప్రమాదమున్నదని శాస్త్రవేత్తలు ఊహించారు. ఆ తర్వాత ఉత్పాతం చోటుచేసుకుంది.


అయితే సంభావ్యతను 85 శాతం వరకూ ఊహించవచ్చని, నిర్దిష్ట సమయాన్ని చెప్పటం అసాధ్యమనిఅంటున్నారు. ఇందులో చిక్కేమంటే... ముందే చెబితే జనం భయాందోళనల్లో కాలం వెళ్లదీస్తారు. ఆర్థిక కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆ తర్వాత అంచనాలు తప్పితే అనవసర భయాందోళనలు సృష్టించారని శాస్త్రవేత్తలను తప్పుబడతారు.

ప్రకృతిని గౌరవించటం నేర్చుకోనంతవరకూ ఇలాంటి వైపరీత్యాలు తప్పవు. వాతావరణ కాలుష్యం, నానాటికీ పెరుగుతున్న భూతాపం, అడవుల విధ్వంసం, అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా కొండలు తొలిచి రైలు, రోడ్డు మార్గాలు నిర్మించటం, జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం వంటివి ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. ఇవన్నీ సముద్ర మట్టాలు పెరగటానికీ, వరదలకూ దారితీసి భూమి లోలోపలి పొరలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముప్పును వేగవంతం చేస్తున్నాయి.

ఎంఐటీ శాస్త్రవేత్తలు జపాన్‌లోని నోటో ద్వీపకల్పంలో సాగించిన పరిశోధనల ఫలితాలు దీన్నే చాటు తున్నాయి. 2020కి ముందు అక్కడ ఒకటీ అరా వచ్చే భూకంపాలు స్వల్పస్థాయిలోవుంటే... ఆ తర్వాతి కాలంలో వాటి సంఖ్య పెరగటంతోపాటు తీవ్రత ఎక్కువ కావటాన్ని వారు గమనించారు. ఇదంతా అక్కడి వాతావరణ మార్పులవల్లేనని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిశోధనలు ప్రభు త్వాల కళ్లు తెరిపించాలి.

# నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

**ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి.**



మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్షణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్ధాంతం ఇది. ఈ సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్వి నియోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷-ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్చీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్ధాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

### వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

## ఐఐటిల స్థాపన గొప్ప ముందడుగు

### ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి

### మరో 40 ఏళ్ల వరకు మనకు జనాభా సమస్య లేదు

### మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**ఐ**ఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కలిషి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35-40 శాతం తెలుగు విద్యార్థులే



ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ-విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

# తాను మంజూరు చేయించిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించడం సిగ్గు చేటు

## తనకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

## కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఆగ్రహం



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ :** తాను మంజూరు చేయించిన అభివృద్ధి పనులను తనకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించడం సిగ్గుచేటని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేస్తున్న రాజకీయ కుట్రలు, కుతంత్రాలను తరిమికొడతామని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్ ఎఫ్సీఐ కాలనీలోని కార్పొరేటర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం ఉదయం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ కాలనీ నుండి ఆర్టీసీ కాలనీ వరకు దాదాపు రూ.55 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పోరేటర్ అయిన తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే శంకుస్థాపనలు చేయడం ఎమ్మెల్యే కుట్ర రాజకీయాలకు అద్దం పడుతుందన్నారు. కార్పొరేటర్ లెటర్ పాడ్ పై మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ సహకారంతో వాటర్ వర్క్స్ ఎండితో పలు సందర్భాల్లో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిధులు సాంక్షన్ చేపిస్తే, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దొంగ చాటుగా వచ్చి శంకుస్థాపన చేయడం, కొబ్బరికాయలు కొట్టిన తీరు ఇదేనా ఆయన రాజకీయ నీతి అని కార్పొరేటర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే తన సొంత లెటర్ ప్యాడ్ పై నిధులు సాంక్షన్ చేయించి శంకుస్థాపనలు చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఈనెల 10వ తేదీ సమయంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుతో పనులు శంకుస్థాపన చేయడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కానీ ఎమ్మెల్యే మంగళవారం తన అనుచరులతో కలిసి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే శంకుస్థాపనలు చేసి కొబ్బరికాయలు కొట్టడం అనైతికమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి రాజకీయ కుట్రలు చేయడంలో దిట్ట అని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక తన రాజకీయ పబ్బం కడుక్కోవడానికి ఎమ్మెల్యే సాగిస్తున్న రాజకీయ కుట్రలను ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు గమనిస్తున్నారన్న విషయం ఎమ్మెల్యే మర్చిపోవద్దని హెచ్చరించారు. ఎమ్మెల్యే కాలనీలో పర్యటన పేరుతో ఆయా కాలనీలో ఉన్నటు వంటి ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను గమనించి తన అనుచరులతో కలిసి కబ్జాలకు పాల్పడుతుండం, అందుకు సజీవ సాక్ష్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో అన్యాక్రాంతమైనటు వంటి ప్రభుత్వ ఆస్తులే నిదర్శనమని విమర్శించారు. బయటకు కనిపించే సుధీర్ రెడ్డి వేరు.. లో లోనా కుట్రలు చేసే మరో సుధీర్ రెడ్డి తీరే వేరని, అందుకు సాక్ష్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఏ నాయకుడిని ఎదగనీ యకుండా తన రాజకీయ అవసరాల కోసం ఎవరినైనా బలిచేసే గుణం సుధీర్ రెడ్డికే ఉందన్నారు. ఎమ్మెల్యేకు దమ్ముంటే బహిరంగ చర్చకు తాను సిద్ధమని, ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ పై సాంక్షన్లు చేయించుకొని శంకుస్థాపనలు చేసు కుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. గత కొంత కాలంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్న మాటలు, ఎమ్మెల్యే చేస్తున్న కుట్రలో కుతంత్రాలకు జరుగుతున్నటు వంటి సంఘటనలను నిదర్శనం అన్నారు . వనస్థలిపురం డివిజన్ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులను మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయిస్తుండడంతో సుధీర్ రెడ్డిలో రాజకీయ అభద్రత భావం నెలకొనడంతోనే కుట్ర రాజకీయాలకు తెర లేపాడని కార్పొరేటర్ విమర్శించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాంగ్రెస్ లో చేర డానికి చేస్తున్న కుట్రలు నియోజకవర్గ ప్రజలకు రాబోవు రోజుల్లో తెలియ చెప్తామని, ఎన్ని సందర్భాల్లో ఎక్కడెక్కడ కలిసి పార్టీ మారడానికి సుధీర్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను ప్రజల ముందు వివరిస్తామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే తన రాజకీయ కుట్ర వ్యవహారాలకు అనిగిమనిగి ఉండే నాయకులని తన వెంట తిప్పుకుంటాడని, అలా కాదని ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నటు వంటి ప్రజాప్రతి నిధులను, నాయకులను సైతం తన అనుచరులతో కలిసి భౌతిక దాడులు చేయించడం, అక్రమంగా కేసులు, నాయకులను ఇంటికి వినిపించి తలుపులు పెట్టి బెదిరించడం ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో సుధీర్ రెడ్డి రాజకీయ ఆకృత్యాలు అనేకం ఉన్నాయని చెప్పారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అన్యాక్రాంతమైనటు వంటి ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, పార్కు స్థలాలు, మిగులు భూములు, వివాదాస్పల స్థలాల్లో తల దూర్చడం, సెటిల్మెంట్లకు పాల్పడటం వంటి అంశాలు ఎన్నో ఉన్నాయని వెంకటేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బహిరంగ చర్చలో పాల్గొని తానే నిధులు సాంక్షన్ చేయించానని రాత పూర్వకంగా నిరూపిస్తే ప్రజల సమక్షంలో ఎక్కడనైనా సరే క్షమాపణ చెప్పడానికి తాను సిద్ధమని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేతో ఎలాంటి సహకారం లేకుండానే వనస్థలిపురం డివిజన్లో ఇప్పటికే దాదాపు రూ.12 కోట్ల రూపాయలతో ప్రజా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని కార్పొరేటర్ వెల్లడించారు. సుధీర్ రెడ్డి చేస్తున్న రాజకీయ కుట్ర కుతంత్రాలను ఇక ముందు సాగనివ్వమని, రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఎల్బీనగర్ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు . అనంతరం వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేసిన రాజకీయ కుట్రలో భాగంగానే గతంలో తాను అనేక ఇబ్బందులకు గురయ్యానని, అక్రమంగా కేసులు పెట్టించి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వ్యవహరించిన తీరు ఊసరవెల్లి రంగులు మార్చినట్టుగా ఉందని ఆయన విమర్శించారు. అనేక సందర్భాల్లో తనపై అక్రమంగా కేసులు పెట్టించడం తోపాటు పాటు భౌతిక దాడులకు సైతం తన అనుచరులతో కలిసి చేయించిన ఘనత సుధీర్ రెడ్డికే దక్కిందని ఆయన విమర్శించారు. రాజకీయాల్లో ఎప్పుడు కూడా పదవులు శాశ్వతం కాదన్న విషయం ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలని, ఇప్పటికైనా కుట్రలు కుతంత్రాలు మాని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు సాయి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్



గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభమైంది. మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ ముఖ్య అతిథిగా హజరై అర్హులనై ప్రజలకు సన్నమియ్యం అందించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికొండలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపులలో సన్నబియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ మణికొండ మర్రిచెట్టు వద్ద ఉన్న రేషన్ షాపులో అర్హులైన పేదల ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, లక్ష్మీనానరాయణ, పురుషోత్తం, మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, ముత్యాలు, బి.రాజు, కిరణ్‌కుమార్, బి.శ్రీరాములు, రవికాంత్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, మహేష్‌రెడ్డి, ఇందిరరామ్‌రెడ్డి, శివానందరెడ్డి, శ్రీనివాస్‌చారి, శ్రావణ్‌కుమార్, సావిత్రి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన మహాత్మజ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సభ్యులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కె.కృష్ణమాచారి, మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణముదిరాజ్, కరణం యాదయ్యముదిరాజ్, అడికే అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున్‌గౌడ్, కొండల్‌ముదిరాజ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధకృష్ణ, వేముల రమేష్, బోయ రమేష్, కె.కిరణ్‌చారి, హరికిషన్, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, సంయుక్త కార్యాదర్శిలు చెరుకుల రవి, మామిళ్ల మహేష్, దయానంద్, కోశాధికారి పుంజాల శ్రీనివాస్‌గౌడ్, ఉప కోశాధికారి వర్కల చందు, మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబురావు, రఘుయాదవ్, పుస్తకాల వంశీ, సురేష్‌ముదిరాజ్, పిట్టల జై హింద్‌ముదిరాజ్, శంకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మణికొండ బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ బీజేపీ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టులు చేశారు. మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, జే.సిద్ధప్ప, మూల అనిల్‌గౌడ్‌లను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం పాటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ధర్నా నిర్వహించింది. దీనిని దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కక్షసాధింపు చర్యలో భాగంగా ముందస్తు అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న పక్షులు, జంతువులకు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

# శంషాబాద్ లో జరిగే తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

## ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపు



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హొటల్లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు ఎలాంటి పనిలో భద్రత లేకుండా పోయిందని ప్రమాదవశాత్తు కిందపడి చనిపోయిన అంగవైకల్యం చెందిన ఆదుకునే నాధుడే లేకుండా పోయారని ఆయన ఆవేదన చెందారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది వలస కార్మికులు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ నిర్మాణరంగంలో పనిచేస్తున్న వీరికి సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా బహుళ అంతస్తులలో పనులు చేయిస్తూ అతి తక్కువ జీతాలు ఇస్తున్నారని వలస కార్మికులను శ్రమ దోపిడీకి చేస్తున్న కార్పొరేట్ బహుళ నిర్మాణ కంపెనీల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. ఏప్రిల్ 21, 22 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ రంగంలో ఎదురైతున్న సమస్యల మీద చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభల విజయవంతానికి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బాబురావు, మహాదేవ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్ శారదా విద్యానికేతన్‌లో గ్రాడ్యుయేషన్ డే

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తారని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్ శారదా విద్యానికేతన్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ పూర్ణిమభరత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉషారాణి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సినల్ నీరజతో పాటు ఉపాధ్యాయ బృందం ఆమెకు షీల్డ్ ప్రధానం చేసి సన్మానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన

## మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి

కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మరియూ ముఖ్యమంత్రి స్ఫూర్తితో మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు, కూకట్ పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్ బి డివిజన్ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టిఆర్ఎస్ నిన్నటి బి ఆర్ ఎస్ రేపటి విఆర్ఎస్ పార్టీ) అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే గరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి.బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమున, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# బిసిల మహా ధర్నాను విజయవంతం చేయాలి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## మంత్రి, టిపిసిసితో కలిసి ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్యే

**గండిపేట్(క్రైం మిర్రర్):** పార్లమెంట్ లో బిసి బిల్లు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బీసీల రిజర్వేషన్లు పెంచే విధంగా కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమానికి మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, శ్రీహరి, ఇతర బిసి ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిల్లీ బలయడేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్య ఉద్యోగ, స్థానిక రంగాలలో బిసిలకు 42 రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్లో నేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, రాజకీయ, రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పెద్దఎత్తున్న పాల్గొని విజయశంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మోకింగ్ ఎఫెక్ట్స్ పై సినిమా తీస్తా

## "మాచన"ప్రార్థన కు..హరీష్ శంకర్ హామీ



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** పొగాకు, ధూమపానం అలవాట్ల వల్ల విద్యార్థులు, యువత నిర్వీర్యం అవుతోందనీ, సినిమా మాధ్యమం ద్వారా..వారిని చైతన్య పరిచేలా ఓ సినిమా తీయాల్సింది గా..పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటి మాచన రఘునందన్ చేసిన ప్రార్థన కు సినీ దర్శకుడు హరీష్ శంకర్ స్పందించారు.ఎక్స్(ట్విట్టర్)వేదిక గా హరీష్ శంకర్ కు "మాచన"జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు,ఇదే సందర్భంగా..పొగాకు, ధూమపానం దురలవాట్ల వల్ల సినిమా తీస్తే యువత జాగృతం అయ్యే అవకాశం ఉందని చేసిన రఘునందన్ విజ్ఞప్తి కి హరీష్ శంకర్ స్పందిస్తూ.."తప్పకుండా నా వంతు ప్రయత్నం నేను చేస్తా" అని రఘునందన్ ట్వీట్ పట్ల సానుకూలం గా స్పందించారు.

# పేదలకు వరంగా మారిన సన్నబియ్యం పంపిణీ

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీని వట్టిపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజల సమక్షంలో మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ చేతులమీదుగా అట్టహాసంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సన్నబియం పంపిణీ కార్యక్రమం, నేడు పేదలకు వరమని, నిరుపేదలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణి ప్రజల కడుపు నింపుతుందని, గత ప్రభుత్వాలు చెయ్యలేని పనిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి, ఇచ్చిన మాట ప్రకారం సన్న అందిస్తుందని కొనియాడారు.. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.. సన్న బియ్యం పంపిణీని అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ఉప్పు శివశంకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సల్వోజు బిక్షమాచారి, నాయకులు మెండు నర్సింహ రెడ్డి, బిచ్య నాయక్, బాలయ్య, నీల మహేష్, కొడాల అల్వాల్ రెడ్డి, పెద్ద వెంకట్ రెడ్డి, గంట యాదయ్య, బట్టు అనంత రెడ్డి, ఏనుగుల వెంకట్ రెడ్డి, బండి ముత్యాలు, అబ్బాస్, సల్మాన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు...






# గత ప్రభుత్వం చేసిన తప్పే కాంగ్రెస్ కూడా చేస్తుంది

## హెచ్సీయూ భూములను కాపాడాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతి

గండిపేట్(క్రైం మిర్రర్): గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం చేస్తుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేంద్ర విద్యా శఖూఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకలాజికల్ సెన్సిటివ్ జోన్ అయిన హెచ్సీయూ భూములను కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్మాలని చూస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్మినట్లే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పని చేస్తుందన్నారు. ఈ విషయంలో కల్పించుకోని హెచ్సీయూ భూములను కాపాడాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరామన్నారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నుంచి నిజ నిర్ధారణ కమిటీ కూడా ఏర్పాటు అయిందన్నారు. మా నాయకులను, విద్యార్థులను అన్యాయంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# పేదల అభ్యున్నతికి ముందు చూపు ఉన్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి

**బాలానగర్, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) :** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయినగర్ లోని ఒక రేషన్ షాపులో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సన్న బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. పేద ప్రజలు మార్కెట్లో సన్న బియ్యాన్ని కొనలేని పరిస్థితిని గమనించిన ప్రభుత్వం మహత్తరమైన ఆలోచన చేసి పేదలు కూడా సన్న బియ్యం ఎందుకు తినకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందు చూపు ఆలోచన రావడం ఎంతో అబ్బుతమైన కార్యక్రమమని అన్నారు. పేదల కోసం ముందు చూపు కలిగిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. ఏప్రిల్ 1న పేదలకు పండగ లాంటిదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డికి రేషన్ షాపు యజమాని వెంకటస్వామి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ దళిత నేత జెల్లా శివ,చింటు, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్ బీజేపీ కుట్రలు పన్నుతున్నాయి

## అంగులం భూమి కూడా హెచ్ యు సి ది లేదు సుప్రీం కోర్టులో నిరూపించిన ప్రభుత్వం

## 400 వందల ఎకరాలు ప్రభుత్వానిదే

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్ బీజేపీ కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రస్తుతం వివాదాలు నెలకున్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్ సియూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీని పై అప్పటి రిజిస్టర్ సంతకం చేసారని తెలిపారు. కంచ గచ్చిబౌలిలో వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం భూమి కూడా హైద్రాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం (హెచ్ సియూ) భూమి లేదని, ఆ భూమిపై యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, సుప్రీంలో కేసు గెలిచి రేవంత్ సర్కారు ఇది తెలంగాణ సంపద అని ఆర్డర్ తేగానే ఆర్తనాదాలు, ఆహాకారాలు మొదలయ్యాయి. కొంత మంది రాజకీయ నాయకులు వారి స్వప్రయోజనాల కోసం, స్థిరాస్తి వ్యాపారాల ప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం కేటాయిస్తామంటే ఓర్చుకోలేకపోతున్నారు. కేటీర్ కి అస్సలు భూముల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.




ధరణి పేరుతో దొంగ పత్రాలు సృష్టించి, లక్షల ఎకరాల భూములు ఆక్రమించుకొని అమ్ముకున్నారు. 19ఏళ్లుగా భూములు వివాదంలో ఉన్నందున చెట్లు పెరిగాయి, అటవీ భూములంటూ తప్పుదారి పట్టిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. విద్యార్థులను రెచ్చగొడుతున్నారు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కూడా గమనించాలని మీరు యూనివర్సిటీలో చదువుకోవాలి మనకు కష్టం వచ్చినపుడు, మనకు సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయాలని మేమంతా కూడా విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చాము అని అన్నారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో 10 సంవత్సరాల ఆర్థిక విధ్వంశాన్ని చక్కదిద్దుతూ విజ్ఞతతో ముందడుగు వేస్తుంది అన్నారు.

# దామరచర్లకు రైల్వే స్టేషన్ కావాలి

క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ : గతంలో దామరచర్లకు రైల్వే స్టేషన్ ఉంది. కేవలం ఒక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం స్వార్థ ప్రయోజనం వలన దామరచర్లకు రైల్వే స్టేషన్ లేకుండా పోయిందని ఇక్కడ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేశారు. స్టేషన్, మండలంలో ఉన్న ప్రజలందరూ హైదరాబాద్ కు పోవాలంటే మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న విష్ణుపురం రైల్వే స్టేషన్ కు పోవాల్సి వస్తుంది ఆ ప్రాంతంలో కనీసం రోడ్డు కూడా బాగాలేదనీ కనీసం రాత్రిపూట కనీస వీధిలైట్లు కూడా లేవని రాత్రిపూట అక్కడ నుంచి ప్రజలు మహిళలు చిన్నపిల్లలు ఎత్తుకొని నడుచుకుంటా రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రాంత ప్రజల కోసం దామరచర్ల నుండి హైదరాబాద్ పోయే రెండు. మూడు రైళ్లు ఆగే విధంగా చూడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని దామరచర్ల మండల ప్రజల పక్షాన మరి ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. ఎందుకంటే ఇక్కడి నుండి డబల్ లైన్ వస్తుందని ఈసారైనా సమస్యను పరిష్కారం చేయాలని ప్రయాణికుడు కొండారపు పూర్ణచంద్రనాయుడు కోరారు.






# ప్రతి పేద మహిళలకు సన్న బియ్యంతో కడుపు నిండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష

## దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్) :** పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవంకి ముఖ్యఅతిథిగా హాజరై, కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఎండి మొయినుద్దీన్ ఆధ్వర్యంలో పలు రేషన్ షాప్ లలో తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాష్టంలోని ప్రతి నిరుపేద కుటుంబ కడుపునింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుంది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. సన్న బియ్యం అంటే కేవలం ధనవంతుల తినే ఆహారం గా వుండే, పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న సన్నబియ్యం. అన్నం అంటే పేదలు కేవలం పండుగల సమయంలో తినే రోజులు పోయాయి, నేడు ప్రతి గృహంలో సన్నబియ్యం. ఇది పేదల పక్షం, సంక్షేమ ప్రభుత్వ విజయం. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్టాన్ని అప్పుల రాష్తంగా చేసినప్పటికీ, గడిచిన 10ఏళ్లలో విధ్వంసం సృష్టించినప్పటికీ అన్నింటీని అదిగమించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మంచి పని చేస్తే మమ్మల్ని అభినందించాల్సింది పోయి, బీజేపీ కోడి గుడ్డు మీద ఈకలు పీకే రాజకీయం మొదలుపెట్టింది అన్నారు. పండుగ రోజు కూడా పచ్చి అబద్దాలతో బీజేపీ కి చెందిన కేంద్రమంత్రి ఒక్కరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించారు. రేషన్ షాపులో మోదీ ఫోటో పెట్టాలని అయన వితండవాదం చేస్తున్నారు. బీజేపీ భాగస్వామిగా ఉన్న పక్క రాష్టంలో కేవలం ముఖ్య మంత్రి ఫోటో ఉంది కానీ ప్రధాన మంత్రి మోదీ లేదనే విషయం తెలియనిది కాదు, మరి తెలంగాణాలో మోదీ ఫోటో ఎందుకు పెట్టాలో వారే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ పథకాల ద్వారా ప్రజలకు చేరువ అయితే తమ పార్టీని ప్రజలు దూరంగా పెడతారని బీజేపీ వారు భావించడం వల్లనే ఇలాంటి అర్థం పర్థం లేని డిమాండ్లతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణాలో ఉన్న ప్రతి పేద ఇంటికి నెల నెలా సన్న బియ్యం అందించే యజ్ఞానికి సబ్బండ వర్గాలు సహకరిస్తాయని, ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, భారతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, సాధు ప్రతాప్ రెడ్డి, రంగారావు, సుంకన్న, మస్తాన్ రెడ్డి, జమీర్ సాహెబ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప, బండి సుధ, మరియు అబ్దుల్లా, రవి ముదిరాజ్, గిరిధర్, సురేందర్, నందు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉగాది ,రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ ప్రారంభమైంది

### సామినేని ప్రమీల రమేష్

### సీఎం రేవంత్ రెడ్డి ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్



### లకు నిరుపేదలు రుణపడి ఉంటారు

కోదాడ ఏప్రిల్ 01( క్రైమ్ మిర్రర్): కోదాడ: పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో సన్న బియ్యం పథకం ప్రారంభించిందని కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు మంగళవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం లో షాప్ నెంబర్ 26 (డీలర్ కోదాటి శిరీష) ప్రభుత్వ పౌరసరఫరాల దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ తో కలిసి ప్రారంభించి ఆమెమాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఉగాది రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ వాడ వాడలా ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొందు, షేక్ జానీ కోదాడ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, నన్నేసాహెబ్, కోదాడ పిఎసిఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య, కోదాటి వెంకటేశ్వరరావు, రంగారెడ్డి, నారపరాజు రంగారావు, మందరపు అనంత రాములు, వంగూరు గోపి, ఫిరోజ్, ఆర్కే రెడ్డి, నెల్లూరి రామారావు, బొల్లు నరేష్, సుల్తాన్ రాంబాబు , మాతంగి ప్రసాద్, విడిగొండ కనకయ్య, బొల్లు కృష్ణయ్య, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమం...

### ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పేదోడికి సన్న బియ్యం పంపిణీ చేస్తుంది

### సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధన్యవాదాలు

### కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, తెలంగాణ మరిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ.



కోదాడ ఏప్రిల్ 01 (క్రైమ్ మిర్రర్): భారతదేశ చరిత్రలోనే పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం నిజంగా చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా... మంగళవారం కోదాడ పట్టణంలోని 31 వ వార్డులో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం పేదవాళ్లకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం%శ్రీ% హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కార్యక్రమం ప్రారంభించడం నిజంగా అభినందనీయమన్నారు. ఓ మంచి కార్యక్రమానికి హుజూర్నగర్ వేదిక కావడం శుభ సూచకమన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదిగో ఇస్తున్నాం అదిగో తెస్తున్నామంటూ సన్న బియ్యం పంపిణీ చేయకుండా కాలం వెళ్ళదీసిందని కాంగ్రెస్ పార్టీ అలా కాకుండా వచ్చిన ఏడాదిన్నరలోపే బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాట నిలబడిందన్నారు. ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రతి పథకాన్ని తప్పనిసరిగా ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా వాటిని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తమ పని చేసుకుంటూ వెళుతుందన్నారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లుమదార్ ఆళ్ల భాగ్యరాజ్ కాలంగి రామారావు తిపిరిశెట్టి సుశీల రాజు నెమ్మది దేవమని ప్రకాష్ బాబు సుంకర నాగయ్య రేవూరి సత్యం, పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం

### సీఎం రేవంత్ రెడ్డి ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ లకు నిరుపేదలు రుణపడి ఉంటారు

### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం: సామినేని ప్రమీల రమేష్

కోదాడ ఏప్రిల్ 01( క్రైమ్ మిర్రర్): కోదాడ: పేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో సన్న బియ్యం పథకం ప్రారంభించిందని కోదాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు మంగళవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం లో షాప్ నెంబర్ 33 (డీలర్ సుభాషిని) ప్రభుత్వ పౌరసరఫరాల దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ తో కలిసి ప్రారంభించి ఆమెమాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఉగాది రంజాన్ తర్వాత సన్న బియ్యం పండగ వాడ వాడలా ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొందు, షేక్ జానీ కోదాడ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, నన్నేసాహెబ్, కోదాడ పిఎసిఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య, రంగారెడ్డి, నారపరాజు రంగారావు, మందరపు అనంత రాములు, , ప్రభుత్వ పౌరసరఫరాల దుకాణం కార్డుదారులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పేదోడికి సన్న బియ్యం పంపిణీ చేస్తుంది

### మాజీ ఎమ్మెల్యే చందరరావు



కోదాడ ఏప్రిల్ 10( క్రైమ్ మిర్రర్): సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలకు ధన్యవాదాలు: మాజీ ఎమ్మెల్యే చందరరావు భారతదేశ చరిత్రలోనే పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం నిజంగా చారిత్రాత్మకమైన నిర్ణయం అని కోదాడ మాజీ శాసనసభ్యులు వీనేపల్లి చంద్రరావు అన్నారు, మంగళవారం పట్టణంలోని 17వ వ వార్డులో షాప్ నెంబర్ 400 8007 (డీలర్ కొంకిమళ్ళ అనూష రాజేష్) లో సన్నబియ్యం లబ్ధిదారులకు స్థానిక వార్డు కౌన్సిలర్లు బత్తినేని హనుమంతరావు కర్రీ శివా సుబ్బారావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే చందరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం పేదవాళ్లకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం%శ్రీ% హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కార్యక్రమం ప్రారంభించడం నిజంగా అభినందనీయమన్నారు. ఓ మంచి కార్యక్రమానికి హుజూర్నగర్ వేదిక కావడం శుభ సూచక మన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదిగో ఇస్తున్నాం అదిగో తెస్తున్నామంటూ సన్న బియ్యం పంపిణీ చేయకుండా కాలం వెళ్ళదీసిందని కాంగ్రెస్ పార్టీ అలా కాకుండా వచ్చిన ఏడాదిన్నరలోపే బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాట నిలబడిందన్నారు. ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రతి పథకాన్ని తప్పనిసరిగా ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా వాటిని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తమ పని చేసుకుంటూ వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ డిటి సిఎస్ రామిరెడ్డి , రెవెన్యూ అధికారి కృష్ణారెడ్డి గరిణె శ్రీధర్,మాజీ వార్డు నెంబర్ మునగాల లలిత, ఇందిరా వెల్డింగ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతంలో రాజులపై తిరగబడ్డ సాధారణ వ్యక్తి

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్. చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. సర్వమ్మ అతడి తల్లి. అందరు అతన్ని పాపన్న గౌడ్అని పాపన్న దొర అన్ని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు. అతను శివున్ని కూడా ఆరాధించేవాడు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధూళిమిట్ట శాసనం ప్రకారం ఆగష్టు 18, 1650 నాడు పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలో గౌడ్ కులంలో జన్మించాడు. గౌడ చరిత్రలో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి ధూల్మిట్ట వీరగల్లు శాసనంలో ఇలా వుంది. " బండిపోత గౌడ షాపూర్ ఖిలా పులి గౌడ యేబది రొడ్డి షబ్బారాయుడ, పొదరు పాపన్న గౌడ్ బాల్యంలో పశు వులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనించేవాడు. తల్లి సర్వమ్మకు ఒక్క కొడుకు కావడంతో గారాబంగా పెంచింది. పాపన్న వంశం శైవమతస్థులై (శివభక్తులు) (గౌడు కులం వారు అందరు కూడ) నిత్యం పూజలు సంప్రదాయాలను తరాలుగా వస్తున్న సంప్రదాయా జీవితాన్ని యుక్త వయసు వచ్చే నాటికి క్రమక్రమంగా వ్యతిరేకించాడు. ఇతర కులాల వారితో తిరిగేవాడు. వీరిలో చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్ పాపన్న ప్రధాన అనుచరులు. తల్లి సర్వమ్మ కోరికతో తాటిచెట్లు ఎక్కి (కలాలి) కల్లు గీయడం కులం పని చేయడం స్నేహితులు, పాపయ్య కల్లు తాగడం లోకం తీరు చుట్టుప్రక్కల జరుగుచున్న విషయాల గురించి చర్చలు గంటల తరబడి మాట్లాడుకునేవారు.

**హైదారాబాదు తురుష్క ఆగడాలు**

పదహారవ శతాబ్దంలో బహమనీ సుల్తానేట్ ఐదు చిన్న రాజ్యాలుగా విడిపోయింది. గోల్కొండ కుతుబ్ షాహి రాజవంశం నియంత్రణలోకి వచ్చింది. వారు పాలించటానికి చాలా తేలికైన ప్రాంతాన్ని వారసత్వంగా పొందారు. ముస్లిం సైనికులు భూమి పన్నుల (రకాలు, శిస్తూ) వసూలు విధానంతో ప్రజలను చాలా హింసాత్మకంగా ఇబ్బందులకు గురిచేస్తూ, పీడించి, రకరకాల పేర్లతో శిస్తులు వసూలు చేసేవారు. కులాల, మతలా పేర్లతో కూడా శిస్తులు వసూలు చేసేవారు. అలాగే గౌడ కులం వారికి తాటిచెట్లకు పన్ను వేసారు. ముస్లిం సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో పాపన్న కల్లు అమ్ముకొనే మండువాలో తురుష్క సైనికులు కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా హేళనగా నవ్వుకుంటు వెళ్ళేవారు. రెండు, మూడు సార్లు అలాగే జరిగింది.

**మొదటి తిరుగుబాటు**

తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని, కల్లు తాగి డబ్బులు ఇవ్వకున్నా, పాపన్న పెద్దగా పట్టించుకునే వాడు కాదు. తురుష్క సైనికులు నా వద్ద కల్లు తాగుచున్నారు. రాజు సైనికులు అంటే చాల గౌరవనీయులు. అయినా సైనికులు రాజుకి శిస్తుల లెక్కలు అప్పగించాలి కదా, కల్లుకు డబ్బులు ఇచ్చిన లెక్క తగ్గును కద పొనీలే అనుకునేవాడు. ఒకరోజు సైనికులు పాపన్న వద్ద కల్లు తాగి వెళ్లిపోవుటకు సిద్ధం అవుచుండగా, కల్లు మండువాకు వస్తున పాపన్న స్నేహితుడు ఒకరు "ధనరాసులు ఉన్నా కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధం అయ్యారా" అని సరసంగా అన్నాడు.

అందుకు తురుష్క సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తాడు. అది చూసి ఆ క్షణంలో కోపోద్రిక్తుడైన పాపన్న, తన వద్ద కల్లు గీయడానికి ఉపయోగించు గీత కత్తి, మారు కత్తిలో ఒకదానితో, ప్రాణ స్నేహితుణ్ణి తన్నుటకు కాలు ఎత్తిన సైనికుడి మెడ నరికాడు. దాంతో మిగాతా సైనికులు పాపన్న మీదికి యుద్ధానికి రావడంతో, ఎంతో బలవంతుడైన పాపన్న వారిని కూడా అంతమొందించాడు. ఇక అక్కడ మిగిలింది పాపన్న ప్రాణ స్నేహితులు, సైనికుల గుర్రాలు, వసూలు చేసిన రాజుగారి ధనరాసులు మాత్రమే. పేదవారిని పీడించి వసూలు చేసిన డబ్బులు వారికే ఉపయోగపడాలి అంటు పాపన్న స్నేహితులతో గుర్రాలతో, డబ్బులతో ఇంటికి చేరాడు. తురుష్క రాజ్యంలో విప్లవకారుడు అయ్యాడు.

అప్పటి నుండి తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో, పాపన్న అతని స్నేహితులతో కలసి తిరుగుబాట్లు ప్రారంభించాడు. అలా మొదలైన తిరుగుబాటుతో ఆయుధాలు, గుర్రాలు, డబ్బులు కూడా సమకూర్చుకున్నాడు. యుద్ధవిద్యలు నేర్చుకున్నాడు. పేదవారికి డబ్బులు సహాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ప్రదేశంలో మారుమోగింది. గ్రామాల్లోని యువకులు పాపన్న వద్ద సైనికులుగా చేరారు. వారికి యుద్ధవిద్యలు నేర్పించి, అతి తొందరలోనే 3,000 మందిని సొంతంగా సైనికులుగా సమకూర్చుకున్నాడు. వారి దాడుల వల్ల కలిగే నష్టం కారణంగా వారిని స్థానిక జమీందార్లు (వంశపారంపర్య అధిపతులు – భూస్వాములు), ఫౌజ్‌దార్లును తరిమికొట్టారు.

**భువనగిరి కోటపై తిరుగుబాటు**

తెలంగాణాలో మ్నొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %–%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.

పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 – 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.

ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 – 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది.




## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఉద్యమం

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయడానికి పోలీసులు అక్రమ అరెస్టులు చేపడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఆరోపించారు. మంగళవారం తెల్లవారుజామున పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. సైదా నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల విశ్వవిద్యాలయ భూమిని వేలం వేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు గత వారం రోజులుగా నిరసన చేపడుతున్నారని చెప్పారు. విద్యార్థుల ఆందోళనను అణచివేయడానికి పోలీసులు నిర్బంధాలు, దాడులు జరిపి, అరెస్టులు చేపట్టడం దుర్మార్గమని ఆయన విమర్శించారు."విశ్వవిద్యాలయాలు పరిశోధన కేంద్రాలుగా ఉండాలి. నిరసనలు అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం," అని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు పోరాడితే ప్రభుత్వాలను గద్దె దించగలరని గత అనుభవాలు చెబుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని గమనించాలన్నారు. ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షిస్తామని చెబుతూ, నిరసనలను అణిచివేయడం, విద్యార్థులను అరెస్టు చేయడం దౌర్భాగ్యమని ఎస్ఎఫ్ఐ పేర్కొంది. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలపై నిషేధం విధించడం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయం జరిపేందుకు ప్రయత్నించడం ముఖ్యమంత్రి మాటలు, చేతల్లో వ్యత్యాసాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని విమర్శించారు. అరెస్టయిన ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు, ఆనంద్, రవి, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, పట్టణ కార్యదర్శి నుమన్ బిస్మిల్లా. వీరిని రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధంలో ఉంచినట్లు సమాచారం.

## సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవం

### చౌటుప్పల్ 7వ వార్డులో సన్న బియ్యం పంపిణీ

### డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవం అని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లక్కారం గ్రామం 7వ వార్డులోని రేషన్ దుకాణంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసీల్దార్ ఎస్ హరికృష్ణ లు ముఖ్యఅతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా నిరుపేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశం నిరుపేదల ఆత్మగౌరవం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని తెలియజేశారు. అనంతరం ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బురాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, ఎండి బాబా షరీఫ్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఉప్పు భద్రయ్య, చెన్నగొని అంజయ్య గౌడ్, బొబ్బిళ్ళ మురళి, బొంగు జంగయ్య గౌడ్, పాశం సంజయ్ బాబు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బక్క శ్రీనాథ్,బొడిగె బాలకృష్ణ, కొరగాని లింగస్వామి, పస్తం గంగ రాములు, కొలను శ్రీనివాస్ రెడ్డి, వర్కాల రవి గౌడ్, బద్దం పాండు రెడ్డి, బద్దం కొండల్ రెడ్డి, గోపనబోయిన మహేష్, పాశం శ్రీనివాస్, కుక్కల నరసింహ, మాధగొని శేఖర్ గౌడ్, దోర్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 14



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని మార్చి 15, 2025 నుండి ప్రారంభించింది. మిర్యాలగూడ ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ మంగళవారం విలేఖరులకు ఈ విషయాన్ని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ, యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.

**అర్హతలు:**

- సంవత్సరానికి రూ. 1.50 లక్షల లోపు ఆదాయమున్నవారు అర్హులు.
- రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేదు.
- రేషన్ కార్డు లేని వారు ఆదాయం సర్టిఫికేట్ తప్పనిసరిగా సమర్పించాలి.
- వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి.
- వ్యవసాయ సంబంధిత పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలి.
- రుణ సబ్సిడీ వివరాలు:
- రూ. 50,000 లోపు రుణానికి 100% రాయితీ.
- రూ. 1,00,000 లోపు రుణానికి 90% రాయితీ, 10% బ్యాంకు రుణం.
- రూ. 1,00,000 – రూ. 2,00,000 రుణానికి 80% రాయితీ, 20% బ్యాంకు రుణం.
- రూ. 2,00,000 – రూ. 4,00,000 రుణానికి 70% రాయితీ, 30% బ్యాంకు రుణం.
- దరఖాస్తు విధానం: దరఖాస్తుదారులు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టమ్) వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రంలో సమర్పించాలి. కొత్తగా దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.


**దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:**

ఆధార్ కార్డు
రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్
ట్రాన్స్‌పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్
వ్యవసాయ పథకాల కొరకు పట్టాదార్ పాస్‌బుక్
వికలాంగుల కోసం సదరన్ సర్టిఫికేట్
పాస్‌పోర్టు సైజు ఫోటోలు
దరఖాస్తు గడువు : ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఏప్రిల్ 14, 2025 వరకు సమర్పించవచ్చు.
అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.




## లక్ష్మి ఫ్యాషన్ బోటిక్‌లో అగ్నిప్రమాదం

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ : మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న లక్ష్మి ఫ్యాషన్ బోటిక్‌లో మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం షాపు తెరిచేందుకు వచ్చిన నిర్వాహకురాలు పోలిశెట్టి సక్కుబాయి, లోపలి నుండి పొగలు వస్తున్నట్లును గమనించగా, వెంటనే షట్టర్లు తీసి విద్యుత్ సరఫరాను నిలిపివేసి, నీటితో మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో షాపులో ఉంచిన చీరెలు, బ్లౌజులు, ఇతర దుస్తులు, జీరాక్స్ మరియు లామినేషన్ మిషన్లు కాలిపోయాయి. సుమారు 7 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు నిర్వాహకురాలు తెలిపారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించినప్పటికీ, వారు వచ్చేవరకు మంటలు ఆర్పబడినట్లు ఆమె పేర్కొన్నారు.



# కాకాణికి హైకోర్టులో చుక్కెదురు

## మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తెల్ల రాయి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసులో తొందరపాటు చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది.. ఈ కేసులో కాకాణి ఏ 4గా ఉన్నారు.. పోలీసులు రెండుసార్లు నోటీసులు ఇచ్చినా.. కాకాణి సహకరించటం లేదని ప్రభుత్వం.. హైకోర్టుకి తెలియజేసింది.. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేసినట్టు– కోర్టులో మెమో ఫైల్ చేసింది.. అయితే, హైదరాబాద్ లో ఉన్న కారణంగా పోలీసు విచారణకు హాజరు కాలేకపోయారని కాకాణి తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు.. పూర్తి వివరాలు సమర్పించాలని పోలీసులను ఆదేశించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేసింది..

అయితే, పోలీసులు రెండో నోటీసులు జారీ చేసిన.. వరుసగా రెండో రోజూ కూడా పోలీసు విచారణకు డుమ్మా కొట్టిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. ముందస్తు బెయిల్ కోసం.. మరోవైపు.. కేసు క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కాకాణిపై తొందరు పాటు– చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొంది.. పొదులుకూరు పోలిసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా.. విచారణ జరిపి తొందరపాటు చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం.. వివరాలు సమర్పించాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేస్తూ.. తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.



# స్థానిక సంస్థల ప్రతినిధులతోనేడు జగన్ భేటీ

## రాజకీయంగా గట్టిగా నిలబడ్డ వారికి అభినందన

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీలు, ఎంపీపీలు, మున్సిపల్ కార్పొరేషన్లు.. ఇలా పలు చోట్ల అవిశ్వాస తీర్మానాలు పెట్టడం.. అందులో మెజార్టీ సాధించినవారు విజయం సాధించారు.. అయితే, కూటమి ప్రభుత్వం కేసులు, వేధింపులు, ప్రలోభాలతో కొన్నింటిని కైవసం చేసుకుందని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు.. అయితే, అధికార కూటమి పార్టీల వేధింపులను తట్టుకుని నిలబడిన ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం కాబోతున్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో.. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ ప్రత్యేకంగా భేటీకాబోతున్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున గట్టిగా నిలబడిన ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించనున్నారు వైఎస్ జగన్.. కేసులు పెట్టి వేధించినా.. ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని.. పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ సమావేశం నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించారు.. ఈ సమావేశానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు చెందిన 8 నియోజకవర్గాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు–, కో–ఆప్షన్ సభ్యులు

# వైద్యం వ్యాపారంగా మారింది




## దాని పవిత్రతను కొనసాగించాలి

## ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** గతంలో పోలిస్తే.. ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.. విజయవాడలో జరిగిన ఏపీ మెడికల్ కౌన్సిల్ లో నామినేటెడ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో ఎన్నుకున్నాం.. వారందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాను... మంచి అనుభవం కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఎన్నుకుందన్నారు.. తరతరాలుగా వైద్యుల్ని దేవుడు పోల్చేవారు.. ఇదివరకు పోలిస్తే ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందన్న ఆయన.. డాక్టర్లు రోగులను మానవత దృష్టితో చూడాలని సూచించారు.. వైద్యవృత్తి విలువలు పల్చబడ్డాయి.. అవసరం లేకుండానే ఎక్సరేలు, సిటీ– స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ లు తీస్తున్నారు.. అలాగే నార్మల్ డెలివరీ చేయడం మానేశారు.. అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారు.. ప్రభుత్వ డాక్టర్లు గానీ.. ప్రైవేట్ డాక్టర్లు గానీ నార్మల్ డెలివరీస్ చేస్తే బాగుంటుందన్నారు.. ప్రజలు కూడా రకరకాల టెస్టులు రాస్తేనే మాకు సరిగ్గా డాక్టర్లు చూశారని అపోహలో ఉన్నారని వ్యాఖ్యానించారు మంత్రి సత్యకుమార్.. అటు–వంటి వారికి అవగాహన కల్పించాలి.. వచ్చిన పేషెంట్ ను చిరునవ్వుతో డాక్టర్లు స్వాగతం పలకాలని సూచించారు.. డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి.. కొత్త కౌన్సిల్, ఏపీఎంసీ సర్టిఫికెట్స్ రెన్యువల్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.. ఫారెన్ రిటర్న్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఏపీఎంసీ సభ్యులుగా డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు, డాక్టర్ డి.శ్రీహరిబాబు, డాక్టర్ స్వర్ణగీత, ఎస్.కేశవరావు బాబు, డాక్టర్ సి.మల్లీశ్వరి ప్రమాణస్వీకారం చేయగా వారికి అభినందనలు తెలిపారు.. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడానికి, నైతిక ప్రమాణాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టు–బడి ఉందని చెప్పడానికి నిపుణులైన వైద్యులను ఏపీఎంసీ సభ్యులుగా నియమించడమే నిదర్శనం. అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, వైద్య రంగాన్ని ఆదర్శనీయంగా నిలపాలని కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కోరారు..



# వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు– ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది కోర్టు.. కాగా, ఇదే కేసులో ఏ71గా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు,.



# ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ,ఏప్రిల్1(ఆర్ఎన్ఎ): చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు– సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు

# గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

## భారీగా చెలరేగిన మంటలు....అలముకున్న పొగ

## 17మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

**అహ్మదాబాద్,(క్రైమ్ మిర్రర్):** గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు– చేసుకుంది. ఈ జిల్లాలోని దీషా నగరంలోని టాపాసుల ఫ్యాకర్టీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం 9.30లకు ఈ ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందాగా.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ.. ' రోజు ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు– సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

# పాతకక్షలతో వ్యక్తిపై పెట్రోల్ పోసి నిప్పు

**పల్నాడు,(క్రైమ్ మిర్రర్):** పాత కక్షల కారణంగా ఓ మహిళ .. ఓ వ్యక్తిపై పెట్రోల్ పోసి నిప్పంటించింది. ఈ ఘటన పల్నాడు జిల్లాలో జరిగింది. గతంలో చిరంజీవి అనే వ్యక్తి తన పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని కోసూరు పోలీస్ స్టేషన్లో లక్ష్మీ అనే మహిళ ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో ఆరు నెలల కిందట ఈ విషయంపై పెద్దలు రాజీ కుదిర్చారు. అయినా సరే పాత కక్షలు మనసులో పెట్టుకుని తన భర్త పై పెట్రోల్ పోసి నిప్పు అంటించిందని చిరంజీవి భార్య వాపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయాల పాలైన చిరంజీవిని చికిత్స కోసం సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి కీ తరలించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

## నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక.. హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు– చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు.

# ఢిల్లీ ఝుండేవాలన్ ప్రాంతంలో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.నగరంలోని ఝుండేవాలన్ ప్రాంతంలో ఉన్న అనార్కలి భవనంలో మంగళవారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. అపార్ట్ మెంట్ బ్లాక్ 3లోని అనార్కలి కాంప్లెక్స్‌లో మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినట్లు– తమకు సమాచారం అందిందని అగ్నిమాపక అధికారి ఒకరు తెలిపారు.

# తెలంగాణలో మహిళలకు రక్షణ ఏది....?

## రోజు రోజుకు పెరుగుతున్న మహిళలపై అఘాయిత్యాలు

## ఒంటరిగా బయటకు వెళ్ళాలంటే భయపడుతున్న మహిళలు

## రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిద్రపోతున్నటుగా వ్యవహరిస్తుంది..!

## బాధితురాలిని పరామర్శించిన బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పరెడ్డి






**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.మన దేశ సాంప్రదాయాలను కట్టుబాట్లను ఇష్టపడి వచ్చిన ఫారన్ దేశపు అమ్మాయిని కొందరు అఘంతకులు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడడం ఎంత దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు రోజురోజుకీ పెరిగిపోతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని రక్షించే వారే అఘంతకులకు సపోర్ట్ గా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇతర దేశ మహిళలను గౌరవించే మన దేశం మన రాష్ట్రం నేడు తలవంచుకునేలా ఈ ప్రభుత్వం వ్యవహరింస్తుందని అన్నారు. రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్రమైన పండుగ రోజు అదే రోజు ఒక విదేశీ మహిళపై అఘాయిత్యానికి పాల్పడడం బిజెపి మహిళా మోర్చా ఖండిస్తుందన్నారు.జర్మనీ దేశస్థురాలు అయినా ఒక మహిళ తన స్నేహితుడి దగ్గరికి వచ్చి నెల రోజులుగా హైదరాబాద్ ని సందర్శించి వెళ్లాలని సోమవారం రాత్రి మందమల్లమ్మ చౌరస్తా సమీపంలో నిలబడగా గుర్తుతెలియని వ్యక్తులు కొంతమంది ఆమెను తన స్నేహితుడిని కారులో ఎక్కించుకొని పాతబస్తీలోనికి తీసుకెళ్లారని మార్గమధ్యలో స్నేహితుడికి కూల్ డ్రింక్స్ లో ఏదో ముత్తు పదార్థం కలిపి ఇచ్చి తన స్నేహితురాలుని పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడడానికి ప్రయత్నించగా ఆమె అతనిని గట్టిగా నెట్టి వేయడంతో అతడు కింద పడిపోగా వెంటనే వేరే ఆటో సహాయంతో తిరిగి మీర్పేట్ కు చేరుకోవడం జరిగిందన్నారు. వెంటనే మీర్పేట్ పోలీస్ స్టేషన్, పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఇతర దేశపు మహిళా అయినా చూడకుండా అఘాయిత్యాలకు పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షులు శిల్పారెడ్డి పోలీసులను, ప్రభుత్వాన్ని మీడియా ముఖంగా తెలియపరిచారు.



## ఆక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తిగుళ్ల శ్రీనివాస్**

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని జేసీబీలు, బుల్డోజర్లతో వేలాది వృక్షాలను నెలకూల్చడంతోపాటు, నెమళ్ళు, దుప్పులు, జింకలు అరుదైన పక్షిజతులను అక్కడి నుంచి తరలించే యత్నం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తిగుళ్ల శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మంది మేధావులను తయారు చేసే యూనివర్సిటీ భూములను వేలం వెయ్యడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం అక్రమ అరెస్టులను ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఖండిస్తున్నామన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు, బండారు విక్రమ్, నాయకులు మణికంఠ, కార్తీక్, వరుణ్ తదితరులు ఉన్నారు.

## సీఎం మాట...సన్న బియ్యానికి బాట

## -కొనియాడిన కొట్టం నర్సింహా రెడ్డి



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ):ఎన్నికల సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట..సీఎం అయ్యాక సన్నబియ్యం పంపిణికి బాటగా మారింది.ఫలితంగా ఆకలితో అలమటించే సామాన్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొట్టం నర్సింహ రెడ్డి చెప్పారు.మంగళవారం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శుభ తరుణం వేళ..మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలోని రేషన్ దుకాణంలో లబ్దిదారులకు సన్నం బియ్యాన్ని పంపిణి అనంతరం సీఎంకు కృతజ్ఞతలు చాటారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తమ్మలి మాణయ్య,గ్రామాధ్యక్షుడు మహేందర్,ఉపాధ్యక్షుడు మల్లేష్,రేషన్ డీలర్ గోటికే శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులున్నారు.

# ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందే వరకు బిజెపి పోరాటం






## బిజెపి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

## చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందే వరకు బిజెపి పోరాటం ఆగదని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసం బిజెపి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచిందని అన్నారు. ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని దేవలమ్మ నాగారం, నేలపట్ల, ఆరెగూడెం, కాట్రేవు, రెడ్డి బావి గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, ఊడుగు యాదయ్య, కంది లక్ష్మారెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, శాగా చంద్రశేఖర్ రెడ్డి, మునగాల రాజశేఖర్ రెడ్డి, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, నూనె మాధవి సహదేవ్, రేవల్లి స్వప్న, సత్యనారాయణ, మునగాల జనార్దన్ రెడ్డి, నిమ్మల సత్యనారాయణ, మహేష్, బద్దం కృష్ణ, అనంతుల ఐలయ్య, గంగనబోయిన ఐలయ్య, వికార సుధాకర్ రెడ్డి, బొంగు వెంకటేశం గౌడ్, మలిగె వెంకటేశం, పి శ్రీనివాస్ చారి, సిలువేరు రమేష్, పాక రఘు, పందుల భరత్, పందుల వెంకటేశం, దెందే అడవయ్య, సుర్కంటి ఆదిరెడ్డి, గోధుమగడ్డ నరేందర్ రెడ్డి, బచ్చా ఐలయ్య, కడగంచి శ్రీశైలం, మల్లయ్య, మహేష్, అంజయ్య, శ్రీనివాసులు, బొడ్డుపల్లి మల్లేష్, గట్టు పవన్, పిన్నింటి చంద్రశేఖర్ రెడ్డి, జూపల్లి మల్లేష్, పులిగిల్ల లక్ష్మణ్, పులిగిల్ల బాబు చారి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు

## 1400 పాయింట్లకు పైగా క్షీణించిన నిఫ్టీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు- క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొ న్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ- స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ-, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.